
నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 14 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## వైభవంగా మహాలక్ష్మమ్మ గ్రామోత్సవం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వరిణి గ్రామంలో వెలసిన శ్రీ మహాలక్ష్మమ్మ వారి గ్రామోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహనంపై అమ్మవారిని కొలువు ఉంచి విశేష పూల అలంకరణ మధ్య అమ్మవారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మహాలక్ష్మి అమ్మవారి గ్రామోత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ.5 కోట్లతో అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన

- మెట్ట ప్రాంత యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యం
- విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత
- తాగునీటికి ప్రత్యేక ప్రణాళిక..
- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :**

ఉదయగిరి అభివృద్ధిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మరో ముందడుగు వేశారు. మొదటి అడుగు వింజమూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, చేసి వైద్యానికి మొదట ప్రాధాన్యతనిచ్చారు.

రెండో అడుగుగా ఉదయగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేయించి గురువారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కళాశాల ప్రిన్సిపాల్, స్థానిక నేతలు 2లో






### ఆలస్యంగా వెలుగులోకి..

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

వెంకటాచలం మండలంలోని గుడ్లూరువారిపాలెం గ్రామంలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఆరు సంవత్సరాల గిరిజన బాలికపై అదే గ్రామానికి చెందిన ఓ హైస్కూల్ విద్యార్థి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**- పూర్తి వివరాల్లోకి వెళితే..**

హైస్కూల్ విద్యార్థి ప్రతిరోజూ బాలిక ఇంటి సమీపంలో టిఫిన్ తినేందుకు వచ్చేవాడు. ఆదివారం సాయంత్రం ఆ బాలిక ఆడుకుంటూ తిరుగుతున్న సమయంలో 'రేగిపండ్లు కోసిస్తాను' అని చెప్పి, ఆమెను పక్కకు తీసుకెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ విషయం కొంత ఆలస్యంగా బయటకు రావడంతో.. పోలీసులు గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు.

**పోలీసుల చర్యలు :** వెంకటాచలం పోలీస్ అధికారులు హైస్కూల్ విద్యార్థులను ప్రశ్నించి, -మిగతా 2లో

## నగరంలో కనిపించని
# బస్సు షెల్టర్లు



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :**

నగరంలో బస్ షెల్టర్ లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో బస్ షెల్టర్లు ఉండేవి. ప్రయాణీకులు బస్సుల కోసం ఈ బస్సు షెల్టర్లు వద్ద ఉండి వేచి చూసేవారు. అయితే ప్రస్తుతం నగరంలో కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో ఎక్కడ కూడా -మిగతా 2లో

# సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయండి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా కందుకూరు పర్యటన దృష్ట్యా అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, మిగతా 2లో



## డ్రోన్ కెమెరాలతో
# నెల్లూరు నగరం జల్లెడ

- క్రైం ఏరియాలపై నిఘా
- జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** డ్రోన్ కెమెరాలతో నెల్లూరు నగరాన్ని జల్లెడ పట్టనున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడించారు. నెల్లూరు నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. నగర డీఎస్పీ సింధుప్రియ ఆధ్వర్యంలో ఆరు పోలీస్ స్టేషన్లో మిగతా 2లో

# పొలం విషయంలో న్యాయం చేయాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలం పెనుబర్తి గ్రామంలో తమకు 1999 సంవత్సరంలో రెండున్నర ఎకరాలకు సంబంధించి ప్రభుత్వం డీఫామ్ పట్టాను కేటాయించిందని, అయితే తన తమ్ముడు బొడ్డు చిన్న వీర స్వామి ఈ భూమిని తనకు తెలియకుండా పాస్ బుక్‌లో తన పేరు మీద మార్చేసుకున్నాడని బొడ్డు వీరా స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. పొలం తమకు ఇచ్చినట్టు అన్ని రికార్డులు ఉన్నాయన్నారు. ఉమ్మడి కుటుంబంగా తాము ఉన్నామన్నారు. రాజకీయ నాయకుల అండదండలతో తన తమ్ముడు తనను ఇబ్బంది పెడుతున్నాడని, ప్రభుత్వం తనకు ఇచ్చిన పట్టాలో తన ఫోటో, తన పేరు ఉందని, కానీ పాస్‌బుక్‌లో పేరు మాత్రం చిన్న వీరస్వామిగా మార్చుకున్నాడని ఆరోపించారు. స్థానిక తహసిల్దార్ దీనిపై పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు తగిన విచారణ జరపాలని కోరారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయండి



(మొదటి పేజీ తరువాయి)

కందుకూరు సబ్ కలెక్టర్ టి.శ్రీపూజ, ఇతర శాఖల అధికారులతో కలిసి కందుకూరు పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలైన టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిపాడ్, దూబగుంట మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్, దూబగుంట గ్రామం, వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలను అడ్వాన్స్ సెక్యూరిటీ లయెజాన్ నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని వివరిస్తూ ఉదయం 11 గంటలకు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసం నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 11:45కు కందుకూరులోని టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకుంటారు. అక్కడ ప్రజా ప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రిని కలుసుకుంటారు. అనంతరం 11:50కు అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి 12:05కు దూబగుంట శివార్లలో మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం 12:20 కు దూబగుంట గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో కలిసి పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొని, దూబగుంటకుంట దగ్గర మొక్కలు నాటుతారు. అనంతరం 1:30 నుండి 2:30 వరకు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 2:45కు కందుకూరు నుండి హెలి కాప్టర్ ద్వారా బయలుదేరి 3:25కు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ, రవాణా తదితర శాఖల అధికారులందరూ వారికి కేటాయించిన విధులు వారు బాధ్యతతో సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించి ముఖ్య మంత్రి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలన్నారు. తొలుత కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్‌ను నిర్వహించారు.

# రూ.5కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల కాలంలో నా దృష్టికి వచ్చిన అనేక సమస్యలను పరిష్కరించానని, ఇంకా పరిష్కరించాల్సినవి ఉన్నాయని తెలిపారు. పాలకుడిగా కాకుండా సేవకుడిగా నిరంతరం అందుబాటులో ఉంటూ ఉదయగిరి అభివృద్ధి ప్రజల సంక్షేమం వైపు దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నేను ఎక్కడ ఉన్నా నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయాలన్న తపనతో ఉన్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యమన్నారు. మొదటి అడుగు వింజమూరులో దయాలసిస్ సెంటర్.. రెండవ అడుగు ఉదయగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్లు నిధులు మంజూరు చేయించి భూమిపూజ చేశానని తెలిపారు. ఇందులో 3 కోట్ల 50 లక్షలు భవనాలకు, 75 లక్షలు పాత భవనాల మరమ్మతులకు, మరో 75 లక్షలు ల్యాబ్ టెక్నికల్ వర్క్ లాంటి వాటికి ఉపయోగించి విద్యకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో 30 మినరల్ వాటర్ ప్లాంట్స్‌ను అవసరమైన చోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటిని కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సీనియర్ నాయకులు, జర్నలిస్టులు పూర్తిగా సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. మీకు తెలిసిన విలువైన సమాచారం ఇవ్వడంతో పాటు, సూచనలు సలహాలు అందజేయాలన్నారు. పార్టీలకతీతంగా అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఉదయగిరి పర్యాటక రంగంగా అభివృద్ధి చేసినందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చారిత్రక నేపథ్యం ఉన్న ఉదయగిరి దుర్గాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తగు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. 8 నెలల కాలంలోనే 60 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లను వేయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడా కూడా



తాగునీరు సమస్య రాకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు వెలుగొండ సోమశిల హైలెవెల్ కెనాల్‌కు బడ్జెట్లో నిధులు కేటాయించేటట్లు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. మెట్ట ప్రాంత అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, అందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, ఉదయగిరి బీజేపీ ఇంచార్జ్ కదిరి రంగారావు, ఉదయగిరి జనసేన ఇంచార్జ్ కొట్టె వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, ఏపీఈడబ్ల్యు ఐడిసి నెల్లూరు ఈఈ సుబ్బారాయుడు, ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్‌కే రియాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, ఎన్‌డీ సందాని, మేకపాటి మాల్యాద్రి, కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాసులు, తుమ్మల కిరణ్, చింతనబోయిన శివకుమార్ యాదవ్, నల్లిపోగు రాజా, బొజ్జ నరసింహులు, బొజ్జ శ్రీనివాసులు, గడ్డం వెంకటస్వామి, జాఫర్, మొహిదీన్, సయ్యద్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల గిరిజన బాలికపై లైంగిక దాడి



(మొదటి పేజీ తరువాయి)

ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. హైస్కూల్‌లో ఇలాంటి ఘటనలు ఇకపై జరగకుండా ఉండేందుకు విద్యార్థులకు స్పెషల్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**సమాజంలో ఆందోళన..** ఈ ఘటనపై గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భద్రతపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా, మంచి నడవడిక, నైతిక విలువలు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

**పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది..**

దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగు చూడాల్సి ఉంది. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. బాలికకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## డ్రోన్ కెమెరాలతో నెల్లూరు నగరం జల్లెడ



(మొదటి పేజీ తరువాయి)

సీఐలు డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందన్నారు. శివారు ప్రాంతాలు నిర్మానుష్యమైన ప్రదేశాలలో క్షుణ్ణంగా పరిశీలించి అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించడం జరుగుతుందన్నారు. అలాగే ఓపెన్ డ్రింకింగ్‌పై ఉక్కుపాదం, ఇప్పటికే 48 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గంజాయి వినియోగం, పేకాట, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## నగరంలో కనిపించని బస్సు షెల్టర్లు

(మొదటి పేజీ తరువాయి)

బస్సు షెల్టర్లు అనేది కనిపించకపోవడం విశేషం. నగరంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి డైకస్ రోడ్డు వరకు ఎక్కడ ప్రయాణీకులు ఉండేవిధంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయకపోవడం విశేషం. అదేవిధంగా అయ్యప్ప గుడి ప్రాంతం వరకు ఎక్కడా బస్సు షెల్టర్లు లేక ప్రయాణీకులు అవస్థలు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే పద్మావతి సెంటర్, సారాయి అంగడి, నిప్పు సెంటర్, కరెంట్ ఆఫీస్, వేదయపాలెం, ఇంకా నగరంలోని పలు ప్రాంతాల్లో బస్ షెల్టర్లు లేక ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల బస్ షెల్టర్లు ఉన్నప్పటికీ.. అవి ప్రయాణీకులకు అందుబాటులో లేనివిధంగా ఉన్నాయి. కనీసం అక్కడ బస్సు కూడా ఆగనిచోట కొన్ని చోట్ల ప్రైవేటు వారు బస్ షెల్టర్లు ఏర్పాటు చేసి ఉన్నారు. గతంలో నగరపాలక సంస్థ పరిధిలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేశారు. అయితే వాటిని తొలగించిన అధికారులు.. మళ్లీ వాటి స్థానంలో ఏర్పాటు చేయడం గమనార్హం. రానున్న వేసవిలో కొన్ని ప్రాంతాల్లో ఒకపక్క చెట్టు నీడ లేక, మరో పక్క బస్‌షెల్టర్ లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడనున్నారు. కొన్ని ప్రాంతాల్లో సకాలంలో బస్సులు రాకపోతుండడంతో ప్రయాణీకులు బస్ షెల్టర్లు వద్దే ఉండాల్సిన పరిస్థితి. బస్ షెల్టర్ లేక వృద్ధులు, పిల్లలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇకనైనా అధికారులు అవసరమైన చోట్ల బస్సుషెల్టర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రమాదంలో జలాశయాలు

- సాంకేతిక సిబ్బంది నియమించండి
- జిల్లాల హౌసింగ్ స్కాంపై విజిలెన్స్ విచారణ పారదర్శకంగా లేదు
- హౌసింగ్ అవినీతిపై సీఐడీ విచారణ జరిపించాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ బహిరంగ లేఖ రాశారు. జలవనరుల శాఖ ప్రభుత్వ సాంకేతిక సలహాదారు కన్నయ్య నాయుడు సోమశిల డ్యామ్‌ను పరిశీలించి డ్యామ్ గేట్లు రోప్‌లు దెబ్బతిన్నాయి. సాంకేతిక సిబ్బంది లేరు. ఇలాగైతే తుంగభద్ర డ్యామ్‌కు పట్టిన గతే.. అని అధికారులను హెచ్చరించారు. వాస్తవానికి సోమశిల కండలేరు రాళ్లపాడు ప్రాజెక్టులలో ఇవే సమస్యలు నెలకొని ఉన్నాయి. జిల్లాలోని అన్ని చెరువులు పంట కాలువల నిర్వహణకు సాంకేతిక సిబ్బంది లేరు. రాష్ట్ర ప్రభుత్వం జల వనరుల నిర్వహణకు నిధులు కేటాయించడం లేదు. సాంకేతిక సిబ్బంది లాక్ ఆపరేటర్లు గేట్ ఆపరేటర్లు లస్కర్లు ఇలాంటి ఉద్యోగాలు ఉమ్మడి జిల్లాలో 1000కి పైగా ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వం కీలకమైన ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిధులు విడుదల చేయకుండా అధికారులను బాధ్యులను చేస్తే సరిపోదని నిధులు కేటాయించాలని ఉద్యోగాలు భర్తీ చేయాలని రమేష్ లేఖలో పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో చేపట్టిన గృహ నిర్మాణాలలో భారీ అవినీతి చోటు చేసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజిలెన్స్ కమిటీ విచారణ జరిపినా అందులో పారదర్శకత లేదు. నెల్లూరు కొండ్లపూడి లేఔట్‌లో 1కోటి 59 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు 17.10.2022న అప్పటి విజిలెన్స్ అధికారులు ఎండి కార్యాలయంలో నివేదికను సమర్పించారు. అయితే అవినీతిపరులను కాపాడడం కోసం దుర్వినియోగం అయిన మొత్తం 1కోటి 59 లక్షల ను కేవలం 5 లక్షల 42081 రూ పాయలుగా ఎండి కార్యాలయంలో మార్చేశారు. ప్రస్తుత విజిలెన్స్ అధికారులు గృహాలు పొడవు వెడల్పు లాంటి ఫిజికల్ ప్రోగ్రాం మాత్రమే చేపట్టారు అందులోనూ 110 కోట్లు అవినీతి" జరిగిందని నివేదిక ఇచ్చారు. వాస్తవానికి వినియోగించిన స్టీలు సిమెంటు ఫౌండేషన్ లోతు లాంటి అంశాలను పరిగణలోనికి తీసుకోలేదు. మీరు ముఖ్యమంత్రిగా నియమించిన విజిలెన్స్ కమిటీ నాణ్యత ప్రమాణాలు పాటించ కుండ దర్యాప్తు జరిపారు. వాస్తవాలు వెలుగులోకి రావడం కోసం ఉదాహరణగా కొండ్లపూడి లే అవుట్‌ను యూనిట్‌గా తీసుకొని సిఐడి అధికారుల చేత సమగ్ర దర్యాప్తు జరిపించాలని రమేష్ డిమాండ్ చేశారు. హౌసింగ్ ఎండీ కార్యాలయంలో సంపూర్ణ ప్రక్షాళన జరుపాలి. సీఐడీ లోతుగా దర్యాప్తు జరపి అవినీతి సొమ్మును రాబట్టాలని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ ద్వారా రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బుధవారపు బాలాజీ, సోమా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కావలి ఎడవల్లిలో అధ్వానంగా పారిశుద్ధ్యం

- జ్వరాల బారిన పడిన ప్రజలు
- ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో అధ్వానంగా పారిశుధ్యం ఉండడంతో గ్రామంలో ప్రజలు జ్వరాల బారిన పడి అల్లాడుతున్నారు. దాంతో వెంటనే స్పందించిన చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ జ్యోతి రాణి కావలిఎడవల్లి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఇళ్లలోని మురికి నీరు రోడ్లపైకి వచ్చి చేరడం రక్షిత మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయకపోవడం గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో బీసీ కాలనీ గ్రామంలోని ప్రజలుజ్వరాల బారిన పడ్డారు. ఈ జ్వరాల బారిన పడిన వారికి కాళ్లు వాపులు కీళ్ల నొప్పులు వస్తున్నాడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మేరకు చిరమణ పీహెచ్సీ వైద్యాధికారిని డాక్టర్ జ్యోతి రాణి గత నాలుగు రోజుల నుండి కావలి ఎడవల్లి గ్రామంలో ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని జ్వరాలు తగ్గుముఖం పడ్డాయని తెలిపారు. వైరల్ జ్వరాలు కావడంతో ఒళ్ళు నొప్పులు ఉంటాయని భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచనలు తెలిపారు. శుక్రవారం వరకు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి సలోమి, ఎంఎల్‌హెచ్‌పి పరిమళ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ భీ పడాయి భీ శిక్షణా కార్యక్రమం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణా కార్యక్రమం 13 నుండి 15వ తేదీ వరకు ఇందుకూరుపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తూరు నందు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంకు ఎంఈఓ నాయక్, సునీల్, సిడిపిఓ రాజలక్ష్మి, స్కూల్ హెడ్మాస్టర్ మల్లికార్జున విచ్చేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ప్రార్ధన గీతం అనంతరం శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు. పోషణ్ భీ పడాయి భీ శిక్షణా తరగతులు మూడు రోజులు నిర్వహించి అంగన్వాడీ కార్యకర్తలకు సామర్ధ్యాలను మెరుగుపరచుకొనడంలో, ఈసీసీఈ కార్యక్రమాలు నిర్వహించడంలో పిల్లల్లో పిల్లల్లో మైలురాలను గుర్తించి వారి పెరుగుదలకు పునాదులు వేయడం, టీఎల్ఎం తయారుచేసి పిల్లలకు నైపుణ్యాలను మెరుగుపరచడం తదితర విషయాలగురించి మొదటి రోజు కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 42 మంది అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఫెసిలిటర్లుగా తమ పాత్రను నిర్వహించారు.

## 'పోషన్ బీ- పడాయి బీ' శిక్షణా కార్యక్రమం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బాలికల హైస్కూలులో గురువారం 'పోషన్ బీ- పడాయి బీ' శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారిణి రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలను అన్ని రంగాల్లో చైతన్య వంతులను చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. బాలికలకు మంచి చదువుతో పాటు మంచి పోషకాహారం కూడా ముఖ్యమన్నారు. 0–6 సంవత్సరాలా బాలికల్లో కలిగే మార్పులను వివరించారు, శారీరకాభివృద్ధి, భాషాభివృద్ధి, మానసికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి జరుగుతాయన్నారు. కావున ఈ దశ కీలకమన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు వీడియోలను ప్రొజెక్టర్‌లో చూపించారు. అలాగే పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ సూపర్వైజర్లు ఎం.జ్యోతిలక్ష్మి, డి.పద్మజ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ భీ - పడాయి భీ శిక్షణ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేటలోని ఏపీఎంఎస్ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్ వాడి కార్య కర్తలకు పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమంపై గురువారం శిక్షణ ఇచ్చారు. ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ సునీలత అధ్యక్షతన సూపర్వైజర్లు పి.విజయలక్ష్మి, జి.కస్తూరి శిక్షణ ఇచ్చారు. జీరో సంవత్సరం నుండి ఆరు సంవత్సరాల బడి దగ్గర ఉండే పిల్లలు ఇంటి వద్ద ఉండే పిల్లలకు పోషణ ఈసీసీ ప్రీ స్కూలు యాక్టివిటీస్ పై శిక్షణ అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు శనివారం వరకు ఉంటుందని తెలిపారు. ప్రీస్కూల్ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని తెలిపారు. పిల్లల ఆకాంక్షలను అర్థం చేసుకోవడానికి సమూహ కార్యక్రమం బాల్య విద్య ప్రాముఖ్యత ఫౌండేషన్ విద్య చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యా విధానం నేర్పే విధానం తదితరాలపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని 52 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం

- ఏవీఎస్ జిల్లా అధ్యక్షుడుమహంత్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థల కొమ్ము కాస్తుందని ఆంధ్రవిద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మహంత్‌రెడ్డి విమర్శించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మొన్న అనంతపురం, నేడు వివాఖపట్టణంలో ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యకు కారణం నారాయణ విద్యాసంస్థలేనని ఆయన పేర్కొన్నారు. రకరకాల కోర్సులపేరుతో తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బందికి గురిచేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు అత్యంతగా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నారాయణ బాధ్యత వహించాలన్నారు. ఫీజులపేరుతో, చదువు పేరుతో విద్యార్థులను మానసికవత్తిడికి గురిచేస్తున్నారని మహంత్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతుండడం ఆందోళనకరంగా ఉందన్నారు. కానీ ప్రభుత్వం పట్టించుకొనకుండా కార్పోరేట్ విద్యాసంస్థల కొమ్ముకాస్తుందని ఆయన పేర్కొంటూ ఈసంఘటనలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# కళాకారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

## మంత్రి డోలాకు వినతిపత్రం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కళాకారుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకొని ఆదుకోవాలని, కళాకారులను ప్రోత్సహించాలని ప్రముఖ రంగస్థల కళాకారిణి, ప్రజాజ్యోతి చైతన్య కళా వేదిక చైర్మెన్ కస్తూరి రమణశ్రీ, కార్యదర్శి మంద వెంకట్రావులు కోరారు. వారు రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వాలంటీర్స్, సచివాలయాలశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. కళామతల్లి ముద్దుబిడ్డ, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం దివంగత సీఎం నందమూరి తారకరామారావు దుర్యోధనపాత్ర లోని చిత్రంతోకూడిన జ్ఞాపికను మంత్రి బాల వీరాంజనేయస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా రమణశ్రీ, వెంకట్రావులు కళాకారులు పలు అంశాల్లో ఇబ్బంది పడుతుంటారని, కళా ప్రదర్శనలు ప్రోత్సహవంతంగా లేవని వివరించి వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని, వయోపరిమితి 50సంవత్సరాలకు తగ్గించాలని, దేవాలయాలు, అధ్యాత్మికసంస్థల ద్వారా కళాప్రదర్శన అవకాశాలు కల్పించాలని వారు మంత్రికి విన్నవించారు. కళాకారులందరికీ ప్రదర్శనలకు వెళ్లేసమయంలో అభ్యంతరాలు లేకుండేలా, సంక్షేమపథకాలు పొందేలా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు. కళాకారులు దూరప్రాంతాల్లో ప్రదర్శనలకు వెళుతుంటారని, అందువలన కళాకారులకు ఆర్టీసీ బస్సుల్లో రాయితీ కల్పించాలని మంత్రిని కోరారు. మేకప్‌కు కెమికల్స్ వినియోగిస్తున్నందున ఆరోగ్యం దెబ్బతింటుందని, అలాంటి వారికి కార్పోరేట్ వైద్యశాలల్లో కళాకారులు ప్రాతిపదికన వైద్యం పొందే అవకాశం కల్పించాలని, కళాకారుల వృత్తిని పెంపొందించుకునేందుకు, స్వయం ఉపాధి ఏర్పరుచుకునేందుకు సబ్సిడితో కూడిన రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు మంత్రికి విన్నవించారు. త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో కళాకారుల సంక్షేమానికి అధికంగా నిధులు ఏటాయించేలా శ్రద్ధ తీసుకోవాలని వారు మంత్రి వీరాంజనేయస్వామికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రజాజ్యోతి చైతన్య కళావేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించిన జనసేన నేత



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న వెంకటేశ్వరపురం టిడ్కో గృహ సముదాయంలో అనధికారకంగా కొందరు వాటర్ ప్లాంట్లు నిర్మించడం సమంజసం కాదని జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన వెంకటేశ్వరపురంలోని టిడ్కో గృహ సముదాయాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ గృహ సముదాయాలను గత ప్రభుత్వం పట్టించుకోకుండా నాశనం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ రాష్ట్రవ్యాప్తంగా కాలనీలను సందర్శించి అక్కడ సమస్యలను తెలుసుకొని త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారని తెలిపారు. వెంకటేశ్వరపురంలో కాలనీవాసులకు ఏ ఇబ్బంది వచ్చినా తమకు తెలియజేస్తే వెంటనే స్పందిస్తామని సమస్యలు పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడతామన్నారు. ఇక్కడ పారిశుద్ధ్యానికి సిబ్బందిని పెంచాలని, అలాగే త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని వచ్చే సోమవారం కమిషనర్‌కు ఒక వినతిపత్రాన్ని అందజేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# జంగాల కండ్రిగ వద్ద భూములు పరిశీలన

## 38 ఎకరాలు రికార్డులు పరిశీలించిన ఆర్డీఓ నాగ అనూష



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నెల్లూరు ముత్తుకూరు రోడ్డు మార్గంలో జంగాల కండ్రిగవద్ద గతంలో గుర్తించబడిన భూములను గురువారం ఆర్డీఓ అనూష పరిశీలించారు. ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రంకు సంబంధించిన నేలటూరు దళితవాడ గ్రామానికి పునరావాసం కల్పించే సందర్భంలో గతంలో అధికారులు గుర్తించబడిన సుమారు 38ఎకరాల భూములను ఆర్డీఓ ఫీల్డ్ సర్వే చేశారు. ఈ నేపథ్యంలో మండల భూమి కొలతల శాఖ ఉన్నతాధికారి అను రూప్ రికార్డుపరంగా భూముల వివరాలను ఆర్డీఓకు తెలియజేశారు. వివిధ సర్వే నెంబర్లలో ఉన్న భూములను ఆర్డీవో చూశారు. ఈ సందర్భంగా అధికారుల వెంట వచ్చిన గ్రామ పెద్దలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడ భూములను పరిశీలిస్తూనే మరో అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. నెల్లూరు రూరల్ మండల పరిధిలోని వావిలేటి పాడు వద్ద పేదలకు పక్కా గృహాలు నిర్మాణం చేసి ఉన్నారని అక్కడ మా గ్రామానికి సంబంధించిన 300 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. తమ అభిప్రాయం కూడా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. భూములు పరిశీలించిన అంశాన్ని అదేవిధంగా మరో అభిప్రాయం కూడా జిల్లా కలెక్టర్ కు నివేదిక రూపంలో తెలియజేస్తామని ఆర్డీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దారు ప్రదీప్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్, గ్రామ రెవెన్యూ అధికారి అజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో వార్షికోత్సవ వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఈదుల వారి పాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు దామవరపు రామచంద్రా రెడ్డి కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. భక్తులను ఆహ్వానించేవారు దామవరపు శ్రీధర్ రెడ్డి, కలిచేటి హేమంత్ రెడ్డి దగ్గరుండి భక్తులకు సహకారం అందించారు. పూజా కార్యక్రమాలు చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. విశేష పుష్ప అలంకరణతో సాయిబాబా భక్తులకు దర్శనమిచ్చారు. మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. అదేవిధంగా విశేష పుష్పాలతో బాబా పల్లకి సేవ చేశారు. భక్తులు ఈ సేవలో పాల్గొని పరవశించిపోయారు. బాబా నామస్మరణ చేస్తూ భక్తులు పూజలు చేశారు. అంతేకాకుండా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణం జరిగి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ వేడుకలు వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నివాసాల మధ్య బ్రాందీ షాపు

# పెట్టవద్దని మహిళలు నిరసన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని కెనరా బ్యాంకు సమీపంలో నూతనంగా మంజూరైన రెండవ బ్రాందీ షాపును ఏర్పాటు చేస్తున్నడంతో ఆ ప్రాంత మహిళలునివాసాల మధ్య బ్రాందీ షాపు పెట్టవద్దని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం తహసిల్దార్ శ్రీ రామకృష్ణకు ఆ ప్రాంతవాసులు వినతి పత్రాన్ని అందజేశారు ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న బ్రాందీ షాపు సమీపంలో పోస్ట్ ఆఫీస్, బ్యాంకు, పాఠశాలకు వెళ్లే దారి ఉన్నాయని ప్రతినిత్యం మహిళలు ఒంటరిగా ఆ దారిన వెళుతుంటారని తెలిపారు. మద్యం సేవించిన వారు ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడతారోనని ఆ ప్రాంతవాసులు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే బ్రాందీ షాపు పక్కనే సిమెంటు ఇటుక రాళ్ల ఫ్యాక్టరీ ఉందని మహిళలు అక్కడ పనిచేసేందుకు భయ భ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నివాసాల మధ్య బ్రాందీ షాపు ఏర్పాటును తొలగించాలని మరో ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుకుంటున్నారు.

## బాధితులను పరామర్శించిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం కాట్రాయిపాడుకు చెందిన లింగంకుంట కొండప నాయుడు తండ్రి లింగంగుంట రామయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాలికి శస్త్ర చికిత్స కోసం నెల్లూరులో నారాయణ వైద్యశాల నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు గురువారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడుతూ, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గన్నవరపు పద్మమ్మ, ఇందిరమ్మ, భవాని, సుశీలమ్మ చిన్నపాటి అస్వస్థత తకుగురై నెల్లూరులోనే వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని కూడా పరామర్శించి మెరుగైన వైద్యం వారికి అందించాలని డాక్టర్లను కోరారు.

# చిన్నారులకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్యను అందించాలి

## ఐసీడీఎస్, సీడీపీఓ పద్మజ కుమారి




**జలదంకి, మేజర్‌న్యూస్ :** అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం అందించడంతోపాటు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని వింజమూరు సెక్టర్ ఐసీడీఎస్, సీడీపీఓ పద్మజ కుమారి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో జలదంకి మండలం లోని 67మంది అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్యకర్తలకు పోషన్, పడాయి. శిక్షణ కార్యక్రమం గురువారం నుండి శనివారం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భం గా పిల్లల ఆకాంక్షలను అర్థం చేసుకోవడానికి సమూహ కార్యక్రమం, బాల్య విద్య ప్రాముఖ్యత, ఫౌండేషన్ విద్య, చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యా విధానం నేర్పే విధానం తదితరాలపై కార్యకర్తలకు శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమం గురువారం నుండి శనివారం వరకు ఆమె తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో కార్యకర్తలు నేర్చుకున్న 150 రకాల యాక్టివిటీస్‌ను ఆయా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తూ పిల్లల శారీరిక మానసిక వికాసాలను పెంపొందించడమే లక్ష్యమన్నారు. అంగన్వాడి కార్యకర్తలు తమకేంద్రంలో చిన్నారులకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి నాణ్యమైన విద్యను అందించడంతోపాటు గర్భిణీలు బాలింతలకు పోషక ఆహారం అందిస్తూ వారి అభివృద్ధికి ఉపయోగపడేలా వ్యవహరించాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు హైమావతి, రాజేశ్వరి, అరుణ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం సోమేశ్వరాపురం కమ్మపాలెం గ్రామంలో శ్రీ పోతురాజు స్వామీ సమేత పోలేరమ్మ తల్లి, మహాలక్ష్మి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పార్టీ నాయకులు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులు కావలి నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వర రావు, టీడీపీ నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, చిలకపాటి వెంకయ్య, కంచర్ల మాధవి, కండ్లగుంట్ల మధుబాబు నాయుడు, సంజన కోటారెడ్డి, ముల్లంగి మధు, మాల్యాద్రి, ఎం.శ్రీనివాసులు, నాగరాజు, మాధవరావు, భోగ్యం ప్రభాకర్, ఎల్.మాధవరావులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి.. ప్రాణాలు కాపాడుకోండి

## పొదలకూరు సీఐ శివరామ కృష్ణారెడ్డి, ఎస్ఐ ఎండి హనీఫ్ విజ్ఞప్తి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయడం ద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చునని సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ హనీఫ్‌లు కోరారు. జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా గురువారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులకు, పలువురికి హెల్మెట్‌లను పంపిణీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద నుండి రామ్‌నగర్ గేట్ సెంటర్, సంగంరోడ్డు కూడలి వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయడం ద్వారా ప్రమాదాల సమయంలో ఖచ్చితంగా ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రమాదాల సమయంలో ప్రాణాలు పోతున్నాయని పేర్కొన్నారు. జనవరి 10 నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతోపాటు హెల్మెట్‌లను పంపిణీ చేశామని తెలిపారు. యువకులు ముఖ్యంగా అతివేగంగా మోటార్ బైకులు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆ సమయంలో హెల్మెట్ ధరిస్తే గాయలతో బయటపడే అవకాశాలు ఉన్నాయని ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ముసునూరు నివాసులు పోకూరు కృష్ణారెడ్డి– ఈశ్వరమ్మల కుమారుడు రాజశేఖర్‌రెడ్డి వివాహ కార్యక్రమంకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని అందుకొని గురువారం శ్రీదేవి కన్వర్షన్ హాల్‌లో జరిగిన వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్‌ని కలిసిన కైలాసం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** గురువారం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి అదేశాల మేరకు నెల్లూరు రెండవ డిపో మేనేజర్ శివకేశవ్ యాదవ్‌ని బీజేపీ ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, సిహెచ్ గాంధీ, భక్తాని వికాస్, బుడం శ్రీనివాసులు అందరూ కలిసిరింగ్ రోడ్డు సర్వీస్ విషయం గురించి మాట్లాడారు. సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో సోమవారం నుండి రింగ్ రోడ్ సర్వీస్ నడుస్తునట్టు డిపో మేనేజర్ తెలియచేశారు.

## పొదుపు సంఘాల సీసీలకు, ఏవోలుకు లోకోస్ యాప్ శిక్షణ తరగతులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్లో లోకోస్ యాప్ నందు సంఘాలు, గ్రామ సంఘాలు లావాదేవీలు, డేటా నమోదు చేయుట పై వీఓఏలకి 3 రోజులుపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఎన్ఆర్ఎల్ఎం నందు కేవలం మన రాష్టంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా సంఘాలు, గ్రామ సంఘాలు యక్క డేటా ఒకే రకంగా ఉండే విదంగా లోకోస్ యాప్ నందు డేటా నమోదు చేయవలసి ఉంది. ఇందు సంబందించి సంఘాలు, గ్రామ సంఘాల యెక్క డేటాను లోకోస్ యాప్ నందు నమోదు చేయుటలో విధి విధానాలను, కట్ అఫ్ డేటాను ఎలా చేయాలో వీఓఏలకు ఏపీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంకు సైదాపురం మండలంలోని 49 గ్రామ సంఘాల నుండి వీఓఏలు. సీసీలు, అకౌంటెంట్ హాజరయ్యారు.

## ఘనంగా సరోజినీనాయుడు జయంతి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలోఉన్నపినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలోప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సమాజసేవకురాలు,దేశంలో తొలి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తొలుత కమిటీ సభ్యులు గంపల మంజుల సరోజినీ నాయుడు చిత్రపటానికి నూలు మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. మన దేశంలో మహిళల సాధికారత, సమస్యలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో సరోజినీ నాయుడు పుట్టిన రోజును జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తారన్నారు. ఆమె స్వాతంత్ర్య సమరయోధురాలు మాత్రమే కాదు మహిళా చైతన్యానికి, స్వతంత్ర వ్యక్తిత్వానికి ప్రతీక సరోజినీ నాయుడు అని కొనియాడారు మహిళల అభివృద్ధిలో భారతీయ సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు, ఇలాంటి మహోన్నత వ్యక్తులు గురించి నేటి తరంబావిభారత పౌరులు అయినటువంట విద్యార్థులు తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారుల పోషణస్థాయి పెంచడమే..

# పోషణ్–బి, పడాయి–బి లక్ష్యం

**శిక్షణాతరగతుల్లో సీడీపీఓ సునీలత**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలోని చిన్నారుల పోషణస్థాయి పెంచడమే లక్ష్యంగా పోషణ్–బి, పడాయి–బి కార్యక్రమాలు ప్రభుత్వం ప్రారంభించదని, లక్ష్యసాధనకు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధతో కృషిచేయాలని ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత కోరారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తల 3రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. 6సంవత్సరాలలోపు చిన్నారుల పోషణ లక్ష్యంగా 2023మేలో కేంద్రమంత్రి స్మృతిఇరాని ప్రారంభించారన్నారు. ఈపథకం ద్వారా 0–3సంవత్సరాల చిన్నారులకు నవచేతన్ కార్యక్రమం, 3–6సంవత్సరాల చిన్నారులకు ఆధార్‌షీలా కార్యక్రమాలను ప్రభుత్వం రూపొందించిందని, ఈ కార్యక్రమాల ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేకశ్రద్ధతో వ్యవహరించి చిన్నారుల్లో పోషణ లోపం లేకుండేలా చర్యలు తీసుకోవాలని సునీలత పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలో గృహసందర్శనలు ముమ్మరంగా నిర్వహించాలని, చిన్నారుల తల్లులకు పోషణ గురించి అవగాహన కల్పించాలని, చిన్నారులు పరిసుష్టిగా ఆరోగ్యవంతంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ తగిన అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. అందుకుగాను అవగాహనా సదస్సులు కూడా నిర్వహించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల గురించి , తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నియమాల గురించి వివరించాలని ఆమె సూచించారు. ఆధార్‌షీలా కార్యక్రమం ద్వారా 3–6 మధ్య వయసున్న చిన్నారుల ఆరోగ్యం, బాషాభివృద్ధి తదితర ఐదు అంవాలపట్ల అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల పోషణకోసం అందించే బాలామృతంను పిల్లలకు సక్రమంగా వినియోగించేలా తల్లులకు అవగాహన కల్పించాలని సీడీపీఓ సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ముమ్మరంగా గృహ సందర్శనాలు నిర్వహించాలని, తల్లులకు అవగాహన కల్పించి చైతన్యపరచాలని సునీలత పిలుపునిచ్చారు. ఈ అంశాల గురించి శుక్ర, శనివారాల్లో కూడా శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆమె వెల్లడించారు. చిన్నారుల్లో ఎలాంటి సమస్యలు లేకుండేలా, ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, వివిద రకాల పోషకాహారాలను సరఫరాచేస్తుందని, అందువలన అంగన్‌వాడీ కార్యకర్తలు తప్పకుండా ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలని సునీలత కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయిని కోటేశ్వరమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కోటేశ్వరమ్మ, సురేఖ, ఆత్మకూరు అర్బన్, రూరల్ పరిధిలోని 45మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో మానసిక జ్ఞానానికి ప్రాధాన్యత ఉండాలి



**మండల విద్యాశాఖ అధికారి హేమ సుందర్**

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అంగన్వాడి కేంద్రాల్లో ఉన్నటువంటి చిన్న పిల్లలు నిద్రపోతున్నప్పుడు ఇబ్బందులు పెట్టకుండా వారికి మానసిక జ్ఞానాన్ని కలిగించాలని అలాంటప్పుడే వారి ఎదుగుదల సాధ్యమవుతుందని మండల విద్యాశాఖ అదనపు అధికారి హేమ సుందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోషణ బీ పడాయి బీ శిక్షణ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 45 మంది అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న శిక్షణ వల్ల ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న కార్యకర్తలు శిక్షణ యొక్క విశిష్టత పూర్తిస్థాయి అంశాలు తెలుసుకొని ఈ కేంద్రాలను బలోపేతం చేయాలన్నారు. విద్యార్థులకు మంచి విద్య అందిస్తూ ఆరోగ్యాన్ని కూడా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శిక్షణ కల్పిస్తున్నాయని ఈ విషయాన్ని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు మంజుల, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ నెల్లూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సీడీపీఓ లక్ష్మీ దేవి మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలో 0 నుడి 6 సంవత్సరాల పిల్లలలో సంరక్షణ, విద్యపై దృష్టి పెట్టాలని, అంగన్వాడి కార్యకర్తల విద్యా బోధన సామర్థ్యాలు మెరుగు పరచడానికి, అంగన్వాడి కేంద్రాలు పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా అభ్యాసన కేంద్రాలుగా ఉండాలని తెలియచేశారు అలాగే 0 నుండి 6 సంవత్సరాల పిల్లలలో మెదడు అభివృద్ధి 85 శాతం ఉంటుందని అందువల్ల అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ఈ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా మండల విద్యా శాఖాధి కారి అయిన మురళీధర్ హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రాజెక్టు సూపర్వైజర్‌లు అయిన స్వరూప, సుకన్య, నాగలక్ష్మి దేవమ్మ, లక్ష్మీ రాజ్యం, కవిత వ్యవహరిస్తున్నారు.

## కరటంపాడు, బి.చిరువెళ్ళల్లో పర్యటించిన డీఎల్‌పీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని కరటంపాడు, బోయలచిరువెళ్ళ గ్రామాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి సయీమ్ తాజ్‌హసన్ పర్యటించి ఎల్‌టిసి, ఎస్‌డబ్ల్యుపీసీలను సందర్శించారు. ఫిబ్రవరి 15వ తేదీ నాటికి మండలంలోని 17గ్రామ పంచాయతీల్లో చెత్తనుండి సంపద తయారుచేయు కేంద్రాలన్నింటిని రన్నింగ్‌లోకి తేవాలని ఆయన కార్యదర్శులు, సర్పంచ్‌లను కోరారు. కరటంపాడులోని ఎస్‌డబ్ల్యుపీసీ షెడ్‌ను ట్రైనింగ్‌సెంటర్‌గా జిల్లా పంచాయతీ అధికారి నిర్ణయించారని, ఇక్కడ శిక్షనా తరగతులు కూడా రానున్నరోజుల్లో జరుగనున్నాయన్నారు. త్వరలో ఇక్కడ రెండు మండలాల వారికి ఇక్కడే శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి డేవిడ్, సర్పంచ్‌లు పూనుగుంట రేవతి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడనున్న మండలం ఉపాధ్యక్షులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైసీపీ పార్టీకి గుడ్ బై చెప్పి టీడీపీలోకి త్వరలో చేరను న్నట్లు విశ్వనీయ సమాచారం. మండల ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాలకొండయ్య, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్యలు టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. గురువారం గండిపాలెంలోని తన స్వగృహంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి కార్యకర్తల అభిప్రాయాన్ని తెలుసుకొన్నారు. త్వరలో వైసీపీ గుడ్ బై చెప్పి టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. దీంతో వైసీపీకి గండిపాలెంలో గట్టి ఎదురు దెబ్బ తగలనుంది.

## దాసరి కొండయ్యకి నివాళి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో టీడీపీ పార్టీకి చెందిన దాసరి శ్రీనివాసులు తండ్రి దాసర కొండయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారన్నా విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం వారి నివాసానికి చేరుకొని ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు : కమిషనర్ జి.శ్రావణ్ కుమార్



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీ వరకూ పొడిగించడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగులైన యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈనెల 15 లోపు అప్లై చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు.

# మాదరాజుగూడూరులో గడపగడపకు కార్యక్రమం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : రూరల్ నియోజకవర్గ పరిధిలో 32వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం మాదరాజుగూడూరు గ్రామంలో ప్రారంభమైంది. అనంతరం మాదరాజుగూడూరు గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించగలిగే సమస్యలను అక్కడక్కడ పరిష్కారం చేస్తూ ముందుకు సాగడం జరిగింది. అలాగే క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల స్థాయి నాయకులు, మాదరాజు గూడూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల పండుగ షబే బరాత్‌కు అన్ని సిద్ధం : మున్సిపల్ వైస్ చైర్మన్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ముస్లింల పవిత్ర పండగ అయిన షబే బరాత్ పండుగకు ఆత్మకూరులోమి ముస్లిం సమాధులు, మసీదులు సిద్ధమ య్యాయి. ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్ పట్టణంలోని ముస్లిం సమాధుల వద్ద, అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ పనులు పర్యవేక్షిస్తూ అక్కడ ఉన్న చెత్త చెదారం తొలగించి బ్లీచింగ్ వేసే కార్యక్రమాలు నిర్వహించారు. సమాధుల ప్రాంతంతోపాటు పలు మసీదుల వద్ద కూడా శానిటేషన్ పనులను నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది. షబే బరాత్ పండుగ సందర్భంగా తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్లి ప్రార్థిస్తూ పూజలు నిర్వహించి అనంతరం మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. షబే బరాత్ పండుగ సందర్భంగా రాత్రంతా మసీదులలో జాగారం చేస్తూ ప్రార్థన నిర్వహిస్తారు. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎటువంటి ఆటకం కలగకుండా అన్ని సిద్ధం చేసినట్లు సర్దార్ తెలిపారు.

# దళిత గిరిజనులపై కనికరం లేని అధికారులు



**పొలంలోకి పోనీ ఇవ్వకపోతే ఆత్మహత్యే శరణ్యం**
**ఎమ్మెల్యే హామీ పట్టించుకోని అధికారులు**

సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండల కేంద్రంలోని సైదాపురం గ్రామానికి చెందిన గిరిజనులు, దళితులు గద్దలు తిప్ప వద్ద, ప్రభుత్వ భూమిలో 4 సంవత్సరాల నుండి నిమ్మచెట్లు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బాధితులు తెలిపిన సమాచారం మేరకు.. సదరు భూమిపై గత ప్రభుత్వంలో అధికారులు సాగులో ఉన్న నిమ్మ చెట్లను తీసివేసి పక్కన పడేయడం జరిగింది. ఇది ప్రభుత్వ భూమి దళితులు గిరిజనులు సాగు చేసుకోవడానికి వీలు లేదు అని నిమ్మచెట్లను తీసేశారు. గతంలో ఉన్న తహసిల్దార్‌కు తెలియజేయడంతో మా సమస్య దృష్టిలో ఉంచుకొని అక్కడ ఉన్న భూములను పరిశీలించి ప్రభుత్వ భూములు సాగు చేసుకోవా లని మైనింగ్ కార్యకలాపాలు జరపకూడదని తెలియజేయడంతో సాగునీరు ఆధారం లేకపో వడంతో వర్షాధార పంటలు మినుము, పెసర వేసుకొని జీవనం సాగిస్తున్నాము. ప్రస్తుతం ఉన్నటువంటి తహసిల్దార్ రెండు నెలల నుండి మమ్మల్ని ఇప్పుడు ఉన్న అధికారులు వీఆర్వో గ్రామంలోని గిరిజనులను దళితులను పొలంలోకి పోనివ్వకుండా ఇబ్బందులకు గురిచేసి పోలీస్ స్టేషన్లకు మమ్మల్ని తిప్పుతూ మా పొలంలో పంటలు వేయకుండా మమ్మల్ని నాన రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సదరు గ్రామంలోని ప్రజలు సాగు చేసుకుంటున్నాటు వంటి భూమిని ఖాళీ చేయించి మండల రెవెన్యూ అధికారులు ఎవరికి ఇవ్వాలనుకుంటున్నారో ఖాళీ చేయించి ఏం చేయాలనుకుంటున్నారో తెలియక సైదాపురం గ్రామ ప్రజలు తర్జనభర్జన పడుతూ రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని తహసిల్దార్ దగ్గర ఆవేదన వ్యక్తపరిచారు. తహసిల్దార్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నాయి.. జిల్లా కలెక్టర్ మేరకే భూమిలోకి ఎవర్ని ప్రవేశించకుండా ఆపవలసి వస్తుంది అది ప్రభుత్వ భూమి అది కోర్టు పరిధిలో ఉంది. అందులోకి ఎవరు ప్రవేశించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.

▶ గద్దలు తిప్పవద్ద ఉన్న భూమికి సంబంధించి నెల కిందట చేతికొచ్చిన పంట దక్కనివ్వకుండా నిమ్మ చెట్లు సాగు చేయ్యానికుండా తహసిల్దార్, వీఆర్వో అడ్డుపడడంతో సైదాపురం మండలం కమ్మవారిపల్లికి చెందిన గిరిజనుడు యాటగిరి శివయ్య ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం విధితమే. పై విషయాలపై స్పందించిన వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దళిత గిరిజన సాగు చేసుకుంటున్నా భూములను, సాగులో ఉన్న భూములను ఎవరైతే ఎస్సీ, ఎస్టీ, బీసీలు సాగు చేసుకుంటున్నారో వారే సాగు చేసుకోవాలని ఎక్కడికి ఈ భూములపై ఎవరైనా ఇబ్బంది పెట్టినట్లయితే ఊరుకునేది లేదని, ఎవరైతే చేసుకుంటున్నారో వారికే పట్టాలు ఇప్పిస్తామని, ఈ భూమిలపై మైనింగ్ లీజులేసిన వాటిని క్యాన్సిల్ చేయించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అండగా ఉంటానని మంగళవారం గద్దలు తప్ప వద్దకు వచ్చిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పరిశీలించి తెలిపినప్పటికీ, మండల అధికారులు మండల రెవెన్యూ అధికారులు పొలాల వద్దకు దళిత గిరిజన ప్రజలను పోనీకుండా అడ్డుకోవడం గమనార్హమని గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

# ప్రణతికి డాక్టరేట్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాకు చెందిన ఓ.ప్రణతి డాక్టరేట్ డిగ్రీ పొందారు. హైదరాబాదులోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్‌లో ప్రొఫెసర్ హెచ్.బలరాములు పర్యవేక్షణలో 'పట్టణ, స్థానిక రాజకీయలలో మహిళల పాత్ర' అనే అంశంపై ప్రణతి చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రధానం చేశారు. సెస్ డైరక్టర్ వర్తమాన రాజకీయాలలో మహిళలు పోషిస్తున్న పాత్రను, అడ్డంకులను, వారి ప్రాధాన్యతా మూలాలను ఈ పరిశోధన వెలుగులోకి తెచ్చిందన్నారు.



# ఎంపీడీఓ కార్యాలయంలో తనిఖీలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ఎం.విద్యారమ గురువారం నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసినారు. అలాగే వివిధ ప్రభుత్వ సర్వేల పురోగతిపై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పురోగతి చాలా బాగుందని, 100శాతం పురోగతి సాధించుటకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం మొత్తాన్ని పరిశీలించి కార్యాలయం మొత్తాన్ని చాలా పరిశుభ్రంగా ఉన్నందుకు ఎంపీడీవో శ్రీ శైలేంద్ర కుమార్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామల పంచాయతీ కార్యదర్శిలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ ఎస్టీ కాలనీ నందు హెడ్ కౌంట్ సర్వే



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గురువారం సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సౌత్ మోపూరు, శ్రీరామ (ఎస్టీ) కాలనీ నందు హెడ్ కౌంట్ సర్వే జరిగే పనితీరును హెల్త్ ఎడ్యు కేటర్ బి.అశోక్ పరిశీలించి, ఆశ కార్యకర్తకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ హెడ్ కౌంట్ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం గర్భవతులు, 0-2 సంవత్సరాల పిల్లలు, 2-5 సంవత్సరాల పిల్లలు నమోదు కొరకు ఆశ కార్యకర్తలు ప్రతిరోజు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 11వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ లోపు సర్వే పూర్తి చేయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మునగాకుతో పౌష్టిక ఆహారం
# లోపాన్ని అధిగమించవచ్చు



**కావలి, మేజర్‌న్యూస్ :** కష్టజీవులు నిరుపేద ప్రజలు మునగాకును భుజించడం వలన పౌష్టిక ఆహార లోపాన్ని అధిగమించ వచ్చని ప్రముఖ సామాజికవేత్త ఎం.మాలకొండ రెడ్డి తెలిపారు. ముసునూరు కొత్త గిరిజన కాలనీలో గిరిజనులకు మునగాకు యొక్క విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మునగాకును ఆహారంలో అధికంగా తీసుకోవడం ద్వారా మధుమేహం,కీళ్లు నొప్పులు, ఆరోగ్యము రక్తపోటు, కాలేయం దెబ్బతినడం క్యాన్సర్ అతిసార వంటి రోగాల నుండి మనము ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. మునగాకులో విటమిన్ విటమిన్లు అధికంగా ఖనిజాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ ఔషధ గుణాలు కలిగిన మునగాకును ఆహారంలో అధికంగా తీసుకోవడం ద్వారా పౌష్టికాహార లోపాన్ని అధిగమించవచ్చని తెలిపారు. ఉచితంగా మునగ కాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు

- ఉదయగిరి తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ
- రైతులను కార్యాలయాన్ని చుట్టూ తిప్పుకోకూడదని పరిష్కార మార్గం చూపాలని తహసిల్దార్‌కు తెలిపిన ఎమ్మెల్యే
- వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి, ఆ సమస్యలకు పరిష్కారం మార్గాన్ని చూపాలని ఉదయగిరి తహసిల్దార్ సుభద్రతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సుదీర్ఘంగా చర్చించారు. గురువారం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినసిబ్బంది విధులు, గురించి అడిగి తెలుసుకున్నారు. ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే అర్జీదారులకు ఒకటి రెండు రోజుల లోపల ధ్రువీకరణ పత్రాలు అందే విధంగా చూడాలని తెలిపారు. అర్జీదారుల పట్ల గౌరవంగా మెలగాలని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వాటి పరిష్కారం మార్గాలు చూపాలని తెలిపారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, పరిష్కారం చేయగలిగినవి వెంటనే పరిష్కరించాలని, మిగిలినవి జిల్లా అధికారుల దృష్టిలో ఉంచి, వాటి ప్రక్రియ సరిగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యత మీ పైన ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కూడా కాపాడాలన్నారు. కార్యాలయం సిబ్బంది పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు బాధితుల నుండి వివరాలను సేకరించి వాటి పరిష్కారం మార్గానికి కమిటీని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మోషి క్యాస్ట్‌కు చెందిన సుమారు 30 కుటుంబాల వారు ఉదయగిరిలో నివాసం ఉంటున్నారు. అన్ని జిల్లాలలో వారిని ఎస్సీ క్యాస్ట్ కింద పరిగినము లోనికి తీసుకొని ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారు. ఉదయగిరిలో కూడా 2016కు ముందు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తర్వాత కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో, 30 కుటుంబాల వారికి ప్రభుత్వానికి సంబంధించిన ఏ ఒక్క సంక్షేమ పథకం వారికి అందడం లేదు. దీనిపైన సుదీర్ఘంగా చర్చించి, ఆర్డీవో పరిధిలో ఉన్నందున ఫోన్ ద్వారా ఆర్డీవో తో మాట్లాడిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, క్యాస్ట్ సర్టిఫికెట్ అందించేందుకు, స్థానిక నాయకులు బాధితులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి, పక్రియ పూర్తి చేయాలన్నారు. అవసరమైనప్పుడు నా మద్దతు కూడా తీసుకొని ముందుకు పోవాలని తెలిపారు. అదేవిధంగా మోడల్ కాలనీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సంబంధించిన, సమస్యను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

# నిర్లక్ష్యంగా సీసీ రోడ్లు నిర్మాణం

## ఆర్‌ఎంబి అధికారుల నిర్లక్ష్యం వల్ల పది రోజులకే పగుళ్లు వచ్చిన సీసీ రోడ్డు





**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని ఊటుకూరు పంచాయతీలో సబ్ స్టేషన్ నుండి పొక్కందల క్రాస్ వరకు సీసీ రోడ్డు వర్క్ జరుగుతున్నప్పటికీ సీసీ రోడ్డుకు తగిన వాటర్ క్యూరింగ్ చేయక రోడ్డు వేసిన పది రోజులకే రోడ్డు బీట్లుగా పగిలిపోవడం గమనార్హం. అయితే రెండు నెలల నుండి సీసీ రోడ్ల నిర్మాణంలో కనిపించని ప్రభుత్వ అధికారుల జాడ, పనికి తీసుకువచ్చే మేస్త్రి వర్క్ ఇన్స్‌పెక్టర్లుగా, కాంట్రాక్టు పెట్టుకున్న సూపర్వైజర్‌లే ఇంజనీర్లుగా అధికారులుగా, కాంట్రాక్టే అధికారీగా వ్యవహరించడంతో రోడ్లు ఈ విధంగా తయారవుతున్నాయని, స్థానికులు వాహనదారులు మండిపడుతున్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో నిర్వీర్యం చేసిన రోడ్డు పనులు కూటమీ ప్రభుత్వం ఏర్పడ్డాక పటిష్టంగా జరుగుతోందన్న తరుణంలో సీసీ రోడ్డుకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు జాడ కనిపించకపోవడంతో గత నాలుగు ఐదు నెలలో సైదాపురంలో వేసినటువంటి రోడ్డు కలెక్టర్ గ్రాండ్ ద్వారా రెండు కోట్ల రూపాయలతో సైదాపురం బ్రిడ్జి నుండి రాపూరు క్రాస్ రోడ్డు వరకు చేసినటువంటి రోడ్డు మూడునాల ముచ్చటగా తయారైందని, దీని పట్ల ఆర్ అండ్ బి అధికారులు ఎవరూ కూడా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఊటుకూరు సబ్‌స్టేషన్ నుండి పొక్కొందల క్రాస్ రోడ్డు వరకు అలాగే ప్రస్తుతం వేస్తున్నటువంటి సీసీ రోడ్డు హడావిడిగా వేస్తున్న తీరును గమనించిన వాహనదారులు స్థానికులు, ప్రభుత్వ అధికారులు దగ్గరుండి రోడ్లు ఏపిస్తేనే అంతంత మాత్రం రోడ్లు ఉంటున్నాయని అందులో పొదలకూరు–గూడూరు ఎక్కువ సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయని అందులో సైదాపురం మండలం మైనింగ్ ఏరియా కాబట్టి ఓవర్ టన్నేజ్‌లో వెళ్లే వాహనాలు ట్రాన్స్‌పోర్ట్ అవుతూ ఉంటాయని సైదాపురం నుండి దేగపూడి వరకు 45కోట్ల మేర కాంట్రాక్టు వచ్చి రోడ్లు వేస్తున్నారు. మండల ప్రజలు వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో రోడ్డు వర్క్ జరిగేటప్పుడు రోడ్డుపై ఏ అధికారి లేకపోవడంలో ఇది దేనికి సంకేతమని వాహనదారులు మండల ప్రజలు మండిపడుతున్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని జడ్పీ డిప్యూటీ సీఈవో జే.మోహన్‌రావు సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన సర్వేలను నూరు శాతం సమగ్ర సమాచారంతో పూర్తి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పాజీ, పంచాయతీ కార్యదర్శులు కరీముల్లా, నాగూర్ భీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలకు అల్లుకుపోయిన తీగలు




**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని విద్యుత్ శాఖకు నిర్లక్ష్యపు జబ్బు పట్టుకుంది మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ పరమైన సమస్యలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మండల కేంద్రమైన జలదంకి బస్టాండ్ సెంటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌కు చెట్ల తీగులు అల్లుకొని ప్రమాదకరంగా మారాయి. దీంతో బస్టాండ్ సెంటర్‌కు వచ్చే ప్రయాణికులు, ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్ మీదుగా జలదంకిలోని విద్యార్థులు కూడా ఆ ట్రాన్స్‌ఫార్మర్ ఉండే రోడ్డు మీద ప్రయాణించాలసి ఉంది. విద్యుత్‌శాఖ అధికారులు, స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏదో ఒక సమయంలో మంటలు చెల్లరేగుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్రామ ప్రజలు విద్యార్థుల బాధలు అర్థం చేసుకొని విద్యుత్‌శాఖ బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న చెట్లను తొలగించడంతోపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా సేవలు అందించాల్సిన అవసరం ఉంది.

## స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న స్వచ్ఛఆంధ్రా, స్వచ్ఛదివస్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొంటారని మంత్రి కార్యాలయ ప్రతినిధులు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత ఆలోచనలతో ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటా, బయటా ప్రతిచోటా శుభ్రతలకోసం స్వచ్ఛఆంధ్రా, స్వచ్ఛదివస్ కార్యక్రమం అమలుచేస్తుందన్నారు. అందులోభాగంగా 15వ తేదీ శనివారం ఉదయం 9గంటలకు ఆత్మకూరు పట్టణంలోని సత్రంసెంటర్, అలఘునాథస్వామిగుడి ప్రాంతంలో నిర్వహించనున్న కార్యక్రమాల్లో మంత్రి రామనారాయణరెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు. అందరు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.